వర్షపు నీటిని తొలగించేదెలా?

- చెరువుల్లా మారుతున్న ఓపెన్‌ప్లాట్లు
- ఇళ్లమధ్య నిలుస్తున్న నీరు
- పట్టించుకోని అధికారులు
- బాల్కొండలో దుస్థితి



బాల్కొండలో ఇళ్లముందు నిలిచిన వర్షపు నీరు

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్ర పరిస్థితి పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా ఉంది. వర్షం కురిస్తే చాలు ఇళ్ల మధ్యలో, ఓపెన్ ప్లాట్లలో వర్షపు నీరు చెరువులను తలపించేలా నిల్వ ఉంటున్నాయి. దీంతో ఆ నీటిలో దోమలు వృద్ధి చెందుతున్నాయి. దీంతో గ్రామంలో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. సరైన మురికి కాలువలు లేకపోవడం, ఉన్న కాలువల్లో పూడిక తొలగించకపోవడం వల్ల నీరు ప్రవహించకుండ ఓపెన్ ప్లాట్లకు వెళ్తుంది. దీంతో వర్షపు నీరు అలానే నిల్వ ఉండిపోతుంది.

వృద్ధిచెందుతున్న దోమలు..

మండల కేంద్రంలో ఎక్కడికక్కడ నీరు నిల్వ ఉండటంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఈక్రమంలో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. మండలకేంద్రంలో సుమారు పదుల సంఖ్యలో డెంగీ కేసులు నమోదై చికిత్స పొందుతున్నారు. దీంతో వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇంటింటి జ్వరం సర్వేను నిర్వహిస్తున్నారు. డెంగీ కేసులు అధికంగా నమోదవుతుండటంతో గత శనివారం పంచాయతీ కార్యదర్శులతో మెడికల్ ఆఫీసర్ సమావేశం నిర్వహించారు. నీటి నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, దోమల నివారణ మందులు పిచికారీ చేయాలని సూచించినట్లు తెలిసింది. కానీ గ్రామల్లో ఎక్కడ కూడ అలాంటివి కనిపించడం లేదు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి గ్రామంలో పారిశుధ్యాన్ని కాపాడి, విష జ్వరాలకు చెక్ పెట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

చర్యలు తీసుకుంటున్నాం..

మండలంలో డెంగీ కేసులు నమోదవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. దీంతో ఇంటింటి జ్వరం సర్వేను నిర్వహిస్తున్నాం. పంచాయతీ కార్యదర్శులకు పారిశుధ్యంపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. విష జ్వరాలు ప్రబలకుండ చర్యలు తీసుకుంటాం.

– డాక్టర్ పవన్, మెడికల్ ఆఫీసర్, కిసాన్‌నగర్

క్లుప్తంగా

అభివృద్ధిని ప్రజలకు వివరించాలి



కమ్మర్‌పల్లి: మంత్రి ప్రశాంత్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను ఇంటింటి వెళ్లి ప్రజలకు వివరించాలని బీఆర్‌ఎస్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు లుక్క గంగాధర్ పేర్కొన్నారు. మండలంలోని చౌట్‌పల్లిలో సోమవారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మోసాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. సర్పంచ్ శంకర్, బీఆర్‌ఎస్ నాయకులు నవీన్‌గౌడ్, ప్రతాప్, రాజేందర్ రెడ్డి, రాజశేఖర్, మురళి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలి



బోధన్: పట్టణంలోని నిజాం దక్కన్ షుగర్స్ ఫ్యాక్టరీ మూసివేత నాటి నుంచి కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని భారతీయ విద్యార్థి సేన పట్టణ అధ్యక్షుడు కస్ప లింగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 38వ రోజు కొనసాగాయి. ఈసందర్భగా ఆయన వారి దీక్షలకు మద్దతు తెలిపారు. ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. బీవీఎస్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

అమరవీరులకు ఘన నివాళి



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని అటవీ క్షేత్ర పరిధి కార్యాలయంలో సోమవారం జాతీయ అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరులు, దివంగత ఎఫ్‌ఆర్‌వో గంగయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఎఫ్‌ఆర్‌వో రవీందర్, డిప్యూటీ ఎఫ్‌ఆర్‌వో మహేందర్, దేవీదాస్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టు

మాక్లూర్/నవీపేట: మాక్లూర్, నవీపేట మండలాల్లోని ఆయా గ్రామాల ఆశావర్కర్లను స్థానిక పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారు. మధ్యాహ్నం 12 గంటల అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై వారిని పోలీసులు విడుదల చేశారు. ఆశా వర్కర్ల డిమాండ్ల సాధన కోసం యూనియన్ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టారు. దీంతో ఆశా వర్కర్లు హైదరాబాద్ వెళ్లకుండా తెల్లవారుజామున నుంచే స్థానిక పోలీసులు ఆశా వర్కర్ల ఇళ్లలోనికి వెళ్లి వారిని అదుపులోనికి తీసుకున్నారు.

క్రమశిక్షణ అలవర్చుకోవాలి



మాక్లూర్: ప్రతి బాలిక క్రమశిక్షణ అలవర్చుకోవాలని ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మాలవత్ పూర్ణ పేర్కొన్నారు. మండలంలోని దాస్‌నగర్ వద్ద గల మహాత్మ జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో సోమవారం ఆమె విద్యార్థినులతో మాట్లాడారు. ఆత్మ విశ్వాసం, పట్టుదల వంటి వాటిపై బాలికలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ సాధించిన విజయాలను బాలికలతో పంచుకున్నారు. ప్రిన్సిపాల్ సంజీవ్‌రెడ్డి, ఉపాధ్యాయులు సరిత, అర్చన,సుమలత ఉన్నారు.

పంట రుణాల అందజేత



కోటగిరి (రుద్రూర్): కోటగిరి వ్యవసాయ సహకార సంఘంలో సోమవారం రైతులకు పంట రుణాలను సంఘ అధ్యక్షుడు కూచి సిద్దు అందజేశారు. 17మంది రైతులకు ఎకరానికి రూ. 43వేల చొప్పున రూ. 9,24,600 అందజేశారు. రుణమాఫీ వర్తించిన 8మంది రైతులకు రూ. 1,62,259లు చెక్కుల రూపంలో అందజేశారు. విండో డైరక్టర్లు, సిబ్బంది ఉన్నారు.

అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందజేయాలి

సుభాష్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు, దళిత బంధు, గృహలక్ష్మీ పథకాలు వర్తింపజేయా లని బీఎస్పీ అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జి నీరడి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. నాయకులు షకీల్ అహ్మద్, మల్లేష్, శృతి పాల్గొన్నారు.

మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానాలు



బాల్కొండలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడికి ఏకగ్రీవ తీర్మాన పత్రం అందజేస్తున్న గంగపుత్ర సభ్యులు

బాల్కొండ: మండలంలోని వన్నెల్(బి)లో గంగపుత్ర సంఘ సభ్యులు, మెండోరా మండలం సోన్‌పేట్‌లో మాదిగ సంఘ సభ్యులు, దూదిగాంలో గంగపుత్ర సంఘ సభ్యులు సోమవారం మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. అనంతరం తీర్మానప్రతులను ఆయా మండలాల బీఆర్‌ఎస్ అధ్యక్షులు బద్దం ప్రవీణ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డిలకు అందజేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత్ రెడ్డికి మద్దతుగా ఉండి, బీఆర్‌ఎస్‌కే ఓట్లు వేస్తామని పేర్కొన్నారు. ఎంపీపీలు లావణ్య, సుకన్య, సర్పంచ్‌లు వనజ, ప్రకాశ్, సుజాత, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి మండలంలో..

కమ్మర్‌పల్లి: మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన మాదిగ సంఘం–2 సభ్యులు ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రశాంత్‌రెడ్డిని గెలిపించుకుంటామని తీర్మానం చేశారు. తీర్మాణ ప్రతిని ఇంటింటా ప్రదర్శించారు.

నూతన కార్యవర్గం..

ఎలక్ట్రానిక్ మీడియా..

బాల్కొండ: బాల్కొండ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మురళి, ఉపాధ్యక్షుడిగా సాయిరాం, ప్రధాన కార్యదర్శిగా హరీష్, కోశాధికారిగా సంతోష్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా రాజుకుమార్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, ప్రకాశ్, బ్రహ్మ, రవికాంత్, యాదగిరి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

నియామకం ..



పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లికి చెందిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెద్దోళ్ల గంగారెడ్డి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. ఈసందర్భంగా సోమవారం ఆయనను బీజేపీ నాయకులు సన్మానించారు.

కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుల నియామకం..

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్‌కు చెందిన దొండి రమణ కాంగ్రెస్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడుగా నియమితులయ్యారు. ఈమేరకు ఓబీసీ చైర్మన్ రాజనరేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి సమక్షంలో సోమవారం నియామకపత్రం అందజేశారు

వర్ని: మోస్రా మండల కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షుడిగా బోజ్జ శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు.

మాక్లూర్: కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షుడిగా మండలంలోని ముత్యంపల్లి గ్రామానికి చెందిన రోడ్డ భాస్కర్ నియమితులయ్యారు.

భీమ్‌గల్: భీమ్‌గల్ మండల ఓబీసీ అధ్యక్షుడిగా కొరిడి రాజు, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల బొర్రన్న నియమితులయ్యారు. జిల్లా ఓబీసీ అధ్యక్షుడు నరేందర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి వారికి నియామక పత్రం అందజేశారు.

సంక్షిప్తం

స్వర్ణ అమృతం పంపిణీ



నందిపేట్ (ఆర్మూర్): మండల కేంద్రంలోని కేదారేశ్వర ఆశ్రమంలో సోమవారం ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాముల మహారాజ్ ఆధ్వర్యంలో చిన్నారులకు స్వర్ణామృతం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్‌కు చెందిన రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు వేల్పూర్ శ్రీనివాస్, ఆర్మీ జవాను మెట్పల్లి హర్షిత్‌ను సోమవారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సన్మానించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఆలూర్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ క్లాం మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ దుమ్మాజి శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



ఆర్మూర్‌టౌన్: ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి, సంరక్షించాలని కౌన్సిలర్ ఖాందేస్ సంగీత అన్నారు. పట్టణంలోని రెండో వార్డులో హరితహారంలో భాగంగా ఆమె మొక్కలు నాటారు. నాయకులు నాయకులు ఖాందేష్ సత్యం, ప్రశాంత్, సాయినాథ్, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, కాలనీవాసులు కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వాలి


ఆర్మూర్‌టౌన్: ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు ప్రతి నెల రూ. 10వేల పెన్షన్, రేషన్‌కార్డు ఇవ్వాలని సీఎం కేసీఆర్‌కు ఆర్మూర్ డిపో విశ్రాంత ఉద్యోగుల అధ్యక్ష, కార్యదర్శులు రాములు, రాంచందర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని రంగాలవారికి ప్రభుత్వం సౌకర్యాలు కల్పిస్తోందని, అదేవిధంగా ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులను సైతం ఆదుకోవాలన్నారు.

క్రీడాపరికరాలు, దుస్తుల పంపిణీ




బాల్కొండ/పెర్కిట్(ఆర్మూర్): ముప్కాల్ మండలం రెంజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం వసంత టూల్స్ అండ్ క్రాఫ్ట్ చైర్మన్ ఏనుగు దయానంద్‌రెడ్డి అందించిన క్రీడా పరికరాలను, దుస్తులను స్థానిక ప్రజాప్రతినిధులు అందజేశారు. సర్పంచ్ ఆకుల రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే ఆలూర్ మండలం మిర్దాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు క్రీడా పరికరాలు, దుస్తులు అందజేశారు. ఉప సర్పంచ్ సొడ మధువర్మ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

స్వర్గరథం వితరణ



బాల్కొండ: మెండోరా మండల కేంద్రానికి చెందిన బొల్లపల్లి రాజాగౌడ్ –సుశీల, బొల్లపల్లి రవీంధర్ గౌడ్‌ల స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు సుస్మిత్‌గౌడ్ సోమవారం స్వర్గరథాన్ని అందజేశారు. ఉప సర్పంచ్ మచ్చర్ల రాజారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాజారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దుర్గామాత మందిర నిర్మాణానికి భూమిపూజ



రుద్రూర్: మండలంలోని అక్బర్‌నగర్ గ్రామంలో నిర్మిస్తున్నదుర్గామాత ఆలయ నిర్మాణానికి సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులు, బాన్సువాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి పోచారం సురేందర్‌రెడ్డి భూమిపూజ చేశారు. సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ... స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి బాన్సువాడ నియోజకవర్గంలో ఆలయాలు, మజీద్‌లు, చర్చిల అభివృద్ధికి రూ.150 కోట్లు మంజూరు చేశారని అన్నారు. సర్పంచ్ గంగామణిప్రసాద్, ఆలయ కమిటి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీరాజ్ సబ్ డివిజన్ ఆఫీస్ ప్రారంభం



రుద్రూర్: ఆరు మండలాలకు సౌకర్యంగా ఉండడానికి రుద్రూర్ మండల కేంద్రంలో నూతనంగా పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని సోమవారం వివిధ మండలాల జెడ్పీటీసీలు ప్రారంభించారు. బాన్సువాడ నియోజకవర్గంలోని వర్ని, రుద్రూర్, మోస్రా, చందూర్, కోటగిరి, పోతంగల్ మండలాలకు అందుబాటులో ఉండేందుకు సబ్ డివిజన్ ఆఫీస్‌ను ఏర్పాటు చేశారు. కార్యాలయంలో పంచాయతీరాజ్ డీఈ రాజేశ్వర్‌రావ్ శ్రీరామ మందిరం నిర్మాణ ఫైల్ మీద తొలి సంతకం చేశారు. కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి పోచారం సురేందర్ రెడ్డి, జెడ్పీటీసీలు హరిదాస్, శంకర్ పటేల్, నరోజి గంగారాం తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత



బాల్కొండ: మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సోమవారం ఎంపీపీ లావణ్య అందజేశారు. తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో సంతోష్‌కుమార్, వైస్ ఎంపీపీ శ్రీకాంత్, సర్పంచ్ బూస సునీత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్మూర్ మండలంలో..



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్‌తోపాటు మగ్గిడి గ్రామంలో సోమవారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను స్థానిక ప్రజాప్రతినిధులు అందజేశారు. గోవింద్‌పేట్ ఉప సర్పంచ్ గంగాధర్, మగ్గిడి ఉప సర్పంచ్ సుద్దపల్లి నర్సయ్య, గోవింద్‌పేట్ సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్, ఎంపీటీసీ రాజ్‌కుమార్, నాయకులు రాజు, రాజేశ్వర్, గంగాసాగర్, అశోక్, భూమారెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీ



వేల్పూర్: మండల కేంద్రంలో సోమవారం ఇద్దరు లబ్ధిదారులకు రెండో విడత కింద గొర్రెలను పంపిణీ చేశారు. మండల పశువైద్యాధికారి సంతోష్‌రెడ్డి, సర్పంచ్ తీగెల రాధామోహన్, ఎంపీటీసీ మహేశ్, సొసైటి డైరెక్టర్ భోజన్న యాదవ్ పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళా ఏర్పాట్ల పరిశీలన



వేల్పూర్ : వేల్పూర్ మండలం లక్కోర వద్ద ఏఎన్‌జీ గార్డెన్‌లో మంగళవారం జరుగనున్న మెగా జాబ్ మేళా ఏర్పాట్లను రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సోమవారం రాత్రి పరిశీలించారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి బాల్కొండ నియోజకవర్గ యువతీ యువకులకు మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయించారు. జాబ్ మేళాలో పాల్గొనే కంపెనీలకు, యువతీ యువకులకు ఎటువంటి అసౌకర్యం జరుగకుండా పక్కాగా ఉండేలా ఏర్పాట్లు చేయించారు. ఆయనతోపాటు అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి



రుద్రూర్‌లో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది..



బోధన్ పట్టణంలో..



భీమ్‌గల్‌లో..

రుద్రూర్/బోధన్/వర్ని/బాల్కొండ/కమ్మర్‌పల్లి రూర్మార్‌టౌన్/భీమ్‌గల్: తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వారు ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె ప్రారంభించారు. రుద్రూర్, ఆర్మూర్‌లో అంగన్‌వాడీ సిబ్బంది అంబేడ్కర్, బాబుజగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలలు వేసి, వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. సమ్మె సందర్భంగా అరెస్ట్ చేసిన అంగన్‌వాడీ టీచర్లను బేషరతుగా విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు. కనీసం వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, సిబ్బందిని క్రమబద్ధీకరించాలన్నారు. 48ఏళ్లుగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సేవలు ఉపయోగించుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీరి సమస్యలను పరిష్కారించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. న్యాయమైన డిమాండ్లు వెంటనే అంగీకరించాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వడ్డేపల్లి గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్ తాళాలు అధికారులు పగలగొట్టే ప్రయత్నం చేయగా అంగన్‌వాడీ టీచర్లు అడ్డుకున్నారు. మోస్రాలో సమ్మె, ధర్నాకు అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా అంగన్‌వాడీ టీచర్లు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ముప్కాల్‌లో అంగన్‌వాడీ సిబ్బందిని పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. సీఐటీయూ నాయకులు శంకర్ గౌడ్, కుమారస్వామి, రమేష్‌బాబు, యేశాల గంగాధర్, వివిద గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో..



ఆర్మూర్ పట్టణంలో..



వర్నిలో అధికారులను అడ్డుకుంటున్న అంగన్‌వాడీ టీచర్లు..



ముప్కాల్ ఠాణా వద్ద అంగన్‌వాడీ టీచర్లు

ఆధ్యాత్మికం..

శివాలయంలో ప్రత్యేక పూజలు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధులగుట్టపై గల శివాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత, అరుణాచలం నుంచి విచ్చేసిన రుద్రాక్ష మహారాజ్ శివాలయంలో లింగానికి అభిషేకం చేశారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు పల్లకీసేవ నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

బోధన్ పట్టణంలో..



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని శివాలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

రుద్రూర్‌లో..



రుద్రూర్: రుద్రూర్‌లోని రాజరాజేశ్వరస్వామి ఆలయం, స్వయంభూ బసవేశ్వర ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

ఘనంగా హరినామ సప్తాహం



వర్ని: మోస్రా మండలం చింతకుంట అటవీ ప్రాంతంలో ఉన్న నవనాథుల సిద్ధుల గుట్టపై సోమవారం మహారాజ్ రాందాస్ ఆధ్వర్యంలో భక్తులు అఖండ హరినామ సప్తాహం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సమాచారం..

నేడు బోధన్‌లో నీటి సరఫరా బంద్

బోధన్‌టౌన్(బోధన్): బోధన్‌లో మంగళవారం తాగునీటి సరఫరాను నిలిపివేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. వాటర్ వర్క్స్‌లోని మెయిన్ మోటారు చెడిపోవడంతోపాటు, కమర్షియల్ టాక్స్ ఆఫీసు ఎదుట గల పైప్‌లైన్ లీకేజీ కారణంగా తాగునీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు గమనించాలని కోరారు.

నేడు శంకోరలో స్పీకర్ పర్యటన

వర్ని: మండలంలోని శంకోర గ్రామంలో మంగళవారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి పర్యటించనున్నారని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కళ్లెల్ గిరి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో స్పీకర్ వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	జవాన్(తెలుగు) - 09.50, 10.10 ది నన్2(తెలుగు) - 1.25, 7.35 జవాన్(హిందీ)- 4.00
స్క్రీన్-2 –	మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి -10.00, 1.10, 4.20, 7.30, 10.40
స్క్రీన్-3 –	ఖుషి - 11.15, 2.40, 6.05, 9.30
స్క్రీన్-4 –	జైలర్(తెలుగు)- 11.00, 2.35, జవాన్(హిందీ)- 6.10, 9.45